క్లుప్తంగా

జిల్లాలో హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించాలి


మాట్లాడుతున్న పంతం రవి

సిరిసిల్లటౌన్: జిల్లాలో హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించాలని సీపీఐ పట్టణ కార్యదర్శి పంతం రవి కోరారు. గురువారం కార్మిక భవనంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇటీవల కురిసిన వర్షాలతో జిల్లావ్యాప్తంగా అన్ని మండలాల్లో డెంగీ, మలేరియా, చికున్‌గున్యా, తదితర విషజ్వరాలు ప్రబలుతున్నాయన్నారు. ఇదే అదనుగా ప్రైవేట్ ఆస్పత్రుల్లో పేదలను ఆర్థికదోపిడీకి పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా వైద్యాధికారి స్పందించి ప్రభుత్వ ఆస్పత్రుల్లో మెరుగైన వైద్యం, వసతులు కల్పించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. నాయకులు అజ్జ వేణు, మంత్రి చంద్రయ్య, ఎగమంటి రాజమల్లు, సదానందం తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా తీజ్ వేడుకలు


వేడుకల్లో పాల్గొన్న గిరిజన యువతులు

రుద్రంగి: మండలంలోని బడి తండా గ్రామంలో తీజ్ వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. గిరిజన యువతులు గోధుమలను బుట్టల్లో ఉంచి తొమ్మిది రోజులు పాటు ఇళ్లలో ప్రత్యేక పూజలు చేసి నీరు పోస్తారు. మొలకెత్తిన గోధుమ నారును తొమ్మిదో రోజు యువతులు సాంప్రదాయ నృత్యాలు చేస్తూ దగ్గరలోని చెరువులో నిమజ్జనం చేశారు. తండాప్రజలు, గిరిజన యువతులు, తదితరులు పాల్గొన్నారు.

పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవానికి హాజరు

ఇల్లంతకుంట: మండల మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం గురువారం నిర్వహించారు. మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ హాజరై వారిని ఘనంగా సన్మానించారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రాఘవరెడ్డి, మాజీ ఎంపీపీలు వెంకటరమణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు. అనంతరం జంగారెడ్డిపల్లె రామలింగేశ్వర ఆలయంలో పూజలు నిర్వహించారు.

పాఠశాలకు టీవీలు బహూకరణ



ఇల్లంతకుంట: మండలకేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలకు ఉపాధ్యాయుడు ఐరెడ్డి ప్రదీప్ రెడ్డి రెండు స్మార్ట్ టీవీలను గురువారం అందజేశారని ప్రధానోపాధ్యాయురాలు ప్రేమలత తెలిపారు. రూ.50వేల విలువైన టీవీలు అందించగా ఉపాధ్యాయులు అభినందించారు.

ఘనంగా కళాకారుల దినోత్సవం


కేక్ కట్ చేస్తున్న కళాకారులు

వేములవాడరూరల్: ప్రపంచ కళాకారుల దినోత్సవాన్ని వేములవాడ మండల కళాకారులు ఘనంగా జరుపుకున్నారు. ఈనెల 22 నుంచి 31 వరకు జరిగే ఉత్సవాల సందర్భంగా వేములవాడ సినారె కళామందిర్ ఆవరణంలో జిల్లా కళాకారుల అధ్యక్షుడు తీగల రాజేశంగౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించి కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు గజ్జెల రమేశ్, జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మెన రవితేజ, మండల అధ్యక్షుడు గాజర్ల దేవయ్య, బుర్రి శంకరయ్య, వెదిర రవి, లింగాల రాజిరెడ్డి, మిద్దె వినీత్, గుమ్మడి రాజేశం, కల్లెడ నర్సయ్య, నక్క తిరుపతి, కొమురయ్య, రాజు, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

నిరసన


మండెపల్లి మోడల్ స్కూల్‌లో నిరసన తెలుపుతున్న ఉపాధ్యాయులు

తంగళ్లపల్లి: తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మండెపల్లి మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు గురువారం భోజన విరామ సమయంలో నిరసన తెలిపారు. ప్రతినెలా ఒకటో తేదీన వేతనాలు చెల్లించాలని, పదోన్నతులు, బది లీలు చేపట్టాలన్నారు. ఔట్‌సోర్సింగ్ సిబ్బందికి, అవర్లీ బేసిడ్ టీచర్లకు మే, జూన్, జూలై నెలల వేతనాలు అందించాలని కోరారు. ప్రిన్సిపాల్ రమేశ్, ఉపాధ్యాయులు చంద్రశేఖర్, బాలరాజు, అంజయ్య, శోభారాణి, రేణుక, జ్యోతి, సరిత, ప్రభాకర్, శివకుమార్ రెడ్డి, కవిత, తదితరులు పాల్గొన్నారు

కాంగ్రెస్, బీజేపీ నాయకుల వ్యాఖ్యలు అర్థరహితం

- బీఆర్ఎస్ పట్టణ యూత్‌వింగ్ అధ్యక్షుడు సుంకపాక మనోజ్‌కుమార్


మాట్లాడుతున్న సుంకపాక మనోజ్‌కుమార్

సిరిసిల్లటౌన్: ఎమ్మెల్సీ కవిత బెయిల్‌పై బీజేపీ, కాంగ్రెస్ నాయకులు చేస్తున్న వ్యాఖ్యలు అర్థరహితమని బీఆర్ఎస్ పట్టణ యూత్‌వింగ్ అధ్యక్షుడు సుంకపాక మనోజ్‌కుమార్ అన్నారు. గురువారం సిరిసిల్ల ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. సెప్టెంబర్ 17 నుంచి ప్రజాపాలన అంటున్న సీఎం రేవంత్‌రెడ్డి ఎనిమిది నెలలుగా చేస్తున్నది దుష్టపాలనేనా అంటూ ఎద్దేవా చేశారు. ఇచ్చిన హామీలు అమలు చేయని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల దృష్టి మరల్చేందుకే హైడ్రా పేరుతో డ్రామా మొదలెట్టిందన్నారు. సిరిసిల్ల ఎమ్మెల్యేగా కేటీఆర్ ఉన్నందునే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నేతన్నలపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నాయన్నారు. కేంద్ర మంత్రి బండి సంజయ్‌కుమార్ కవిత బెయిల్‌పై చేసిన వ్యాఖ్యలు శోచనీయమన్నారు. నాయకులు మెట్ట రాజు, కత్తెర వరుణ్, మునీర్, సాయి, పవన్, మధు, షాదాబ్ తదితరులున్నారు.

మాతృభాషను కాపాడుకోవాలి


ముస్తాబాద్: తెలుగు అధ్యాపకుడు రాజుకు సన్మానం


వేములవాడ: ఉపాధ్యాయుడిని సన్మానిస్తున్న విద్యార్థినులు

ముస్తాబాద్: మాతృభాషను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ విజయ్ రఘునందన్ అన్నారు. మాతృభాషా దినోత్సవం సందర్భంగా తెలుగు అధ్యాపకుడు రాజును ఘనంగా సన్మానించారు. ముస్తాబాద్, నామాపూర్, గూడెం పాఠశాలల్లో మాతృభాషా దినోత్సవం నిర్వహించారు.

వేములవాడ: తెలుగుభాషా దినోత్సవం సందర్భంగా పట్టణంలోని ఉర్దూ మీడియం హైస్కూల్‌లో తెలుగు మాస్టర్ విజయ్‌కుమార్‌ను పాఠశాల విద్యార్థినులు ఘనంగా సన్మానించారు.

వీర్నపల్లి: మండలంలోని గర్జనపల్లి ఉన్నత పాఠశాలలో తెలుగు భాషా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు వెంగళ శ్రీనివాస్ మాట్లాడారు. అనంతరం విద్యార్థులకు క్విజ్, పద్యపఠన పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. విద్యార్థులు తెలుగు ఉపాధ్యాయురాలిని ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయులు కులేరి ప్రేమ్ సాగర్, బలరాం, శ్రీనివాస్ పాల్గొన్నారు.

రుద్రంగి: మండలకేంద్రంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో తెలుగు భాషా దినోత్సవం, జాతీయ క్రీడా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు వాలీబాల్ పోటీలు, తదితర పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ప్రిన్సిపాల్ హరినాథ్ రాజు, కరస్పాండెంట్ ఎలిగేటి నరేశ్, డైరెక్టర్లు తీపిరెడ్డి వెంకట్ రెడ్డి, గంగ నర్సయ్య, పడాల సురేశ్, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

గంభీరావుపేట: మండలంలోని లింగన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగు భాషా దినోత్సవం నిర్వహించారు. విద్యార్థులకు తెలుగు భాషపై మెళకువలు, రచనలపై అవగాహన కల్పించారు. ఉత్తమ లేఖలు రాసిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ప్రధానోపాధ్యాయులు రాజిరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలి


మాట్లాడుతున్న సీఐ శ్రీనివాస్‌గౌడ్

ఎల్లారెడ్డిపేట: విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని, సమస్యలు ఎదురైతే వెంటనే పోలీసులను ఆశ్రయించాలని సీఐ శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. మండలంలోని వెంకటాపూర్ జెడ్పీ ఉన్నత పాఠశాలలో గురువారం పోక్సో చట్టంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. మహిళలపై దాడులు జరిగితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. సమావేశంలో ఎస్సైలు రమాకాంత్, రజనికాంత్, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

సిరిసిల్ల క్రైం: విద్యార్థులకు చట్టాలపై అవగాహన అవసరమని సిరిసిల్ల టౌన్ ఎస్సై మల్లేశం అన్నారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని పెద్దూర్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పోక్సో చట్టంపై గురువారం అవగాహన కల్పించారు. మైనర్లపై ఎవరైనా వేధింపులకు పాల్పడితే తల్లిదండ్రులు, పోలీసులకు సమాచారం అందించాలన్నారు. పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయుడు రవీందర్, శ్రీనివాస్, భాగ్యనగర్ మాధవి లకావత్ ఉమా, భైరి వాణి శ్రీ, కడార్ల కల్పన, ఉత్తమ్ విజయ్ కుమార్ పాల్గొన్నారు.

ఇల్లంతకుంట: విద్యార్థులు లైంగిక వేధింపులకు గురైనట్లయితే ఫిర్యాదు చేయాలని ఎస్సై శ్రీకాంత్ గౌడ్ అన్నారు. అనంతారం పెద్ద లింగాపూర్, రేపాక కేరళ మోడల్ స్కూల్ జెడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రధానోపాధ్యాయుడు ఎం. సత్యనారాయణ, తిరుపతి, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

మద్యం మత్తులో గొంతు కోసుకున్నాడు


గొంతుకోసుకున్న ఖాజా

వేములవాడ: మహబూబ్‌నగర్ నుంచి వేములవాడకు ఉపాధి కోసం వచ్చిన ఖాజా అనే యువకుడు తాగిన మైకంలో గురువారం తన గొంతు కోసుకున్నాడు. పట్టణంలోని కట్టకింది బస్టాండులో ఈ అఘాయిత్యానికి పాల్పడగా.. స్థానికులు 108 వాహనంలో ఏరియా ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం చికిత్స పొందుతున్నాడు.

58 రేషన్ షాపులకు నోటిఫికేషన్

- సెప్టెంబరు 4లోపు దరఖాస్తులకు ఆహ్వానం
- సిరిసిల్ల ఆర్డీవో రమేశ్


ఆర్డీవో రమేశ్

సిరిసిల్ల: సిరిసిల్ల రెవెన్యూ డివిజన్‌లో వివిధ కారణాలతో ఖాళీ ఏర్పడిన 58 రేషన్ దుకాణాల డీలర్ల భర్తీకి నోటిఫికేషన్ జారీ చేసినట్లు సిరిసిల్ల ఆర్డీవో ఎల్.రమేశ్ గురువారం తెలిపారు. సెప్టెంబరు 4వ తేదీలోగా అర్హులైన అభ్యర్థులు తహసీల్దార్ ఆఫీస్‌ల్లో దరఖాస్తులు చేయాలని, సెప్టెంబర్ 14న అభ్యర్థులకు రాత పరీక్షలు నిర్వహిస్తామన్నారు. రేషన్ డీలర్ల ఖాళీల వివరాలను ఆర్డీవో రమేశ్ వెల్లడించారు. ఇల్లంతకుంట మండలంలోని గాలిపల్లి, అరేపల్లి, గొల్లపల్లి, పత్తికుంటపల్లి, గంభీరావుపేట మండలంలోని దమ్మన్నపేట, గంభీరావుపేటలో రెండు షాపులు, లక్ష్మీపూర్, రాజుపేట, ఒడ్డెరకాలనీ, ముస్తాబాద్ మండల కేంద్రంతో పాటు పోతుగల్‌లో రెండు, గూడూరు, నామాపూర్, సేవాలాల్ తండా, వెంకట్రావుపల్లె, సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని 11 రేషన్ షాపులు, రగుడు, సర్దాపూర్, ముష్టిపల్లి, చిన్నబోనాల, చంద్రంపేట, పెద్దూరు, తంగళ్లపల్లి మండల కేంద్రంతో పాటు, నేరెళ్ల, చిన్నలింగాపూర్, పద్మనగర్, ఇందిరానగర్, గండి లచ్చపేట, వేణుగోపాల్‌పూర్, కేసీఆర్ నగర్, దేశాయిపల్లి, ఇందిరానగర్ (జిల్లెల్ల), బాలమల్లుపల్లె, పాపయ్యపల్లె, చీర్లవంచ, ఇందిరమ్మ కాలనీ, నర్సింహులపల్లి, వీర్నపల్లి మండల కేంద్రం, గర్జనపల్లి, ఎల్లారెడ్డిపేట మండలంలోని అల్మాస్‌పూర్, తిమ్మాపూర్, బొప్పాపూర్, హరిదాస్‌నగర్, దుమాల, రాగట్లపల్లి, పోతిరెడ్డిపల్లె గ్రామాల్లో ఖాళీలను భర్తీ చేస్తామన్నారు. ఆయా రేషన్‌షాపులకు రిజర్వేషన్లు ఉన్నాయని ఆర్డీవో రమేశ్ వెల్లడించారు. పదో తరగతి పాసైయిన అభ్యర్థులు, 18 నుంచి 40 ఏళ్ల మధ్య వయసు గల స్థానికులు అర్హులని పేర్కొన్నారు. ప్రజాప్రతినిధులు దరఖాస్తులకు అనర్హులన్నారు. మరిన్ని వివరాలకు తహసీల్దార్ కార్యాలయాల్లో సంప్రదించాలని ఆర్డీవో కోరారు.

సంక్షిప్త వార్తలు

● బాధ్యతలు స్వీకరణ

సిరిసిల్లటౌన్: జిల్లా డిస్ట్రిక్ట్ సెషన్స్ కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా గురువారం పెంట శ్రీనివాస్ బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు ఆయన పోక్సో కోర్టు స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా పనిచేస్తున్నారు. వీర్నపల్లి మండలం గర్జనపల్లికి చెందిన పెంట శ్రీనివాస్ ఓయూ కాలేజీ లా పూర్తి చేసి సిరిసిల్లలో 2007 నుంచి న్యాయవాదిగా ప్రాక్టీస్‌లో ఉన్నారు. ఆయనకు సిరిసిల్ల బార్ అసోసియేషన్ అధ్యక్షుడు దోర్నాల సంజీవరెడ్డి, సెక్రటరీ టి.వెంకట్, సీనియర్ న్యాయవాదులు ఉమాశంకర్, వసంతం, నర్సింగరావు, కోడం సురేశ్, గోవిందు, భాస్కర్ తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

ముస్తాబాద్: ముస్తాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్‌గా విజయ్ రఘునందన్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ప్రిన్సిపాల్ జ్ఞానచారి ఇటీవలే ఉద్యోగ విరమణ పొందగా సిరిసిల్ల ప్రిన్సిపాల్‌గా పనిచేస్తున్న విజయ్ రఘునందన్‌కు ముస్తాబాద్ జీజేసీ ప్రిన్సిపాల్‌గా అదనపు బాధ్యతలు అప్పగించారు.

● మిడ్‌మానేరులో 16 టీఎంసీలు

బోయినపల్లి: మధ్యమానేరు ప్రాజెక్టులో నీటిమట్టం 16.43 టీఎంసీలకు చేరింది. ఎల్ఎండీకి 14,600, అనంతగిరి ప్యాకేజీ–10కు 6,400 క్యూసెక్కుల నీరు విడుదల చేశారు. ఎల్లంపల్లి నుంచి వరదకాలువ మీదుగా 6,300 క్యూసెక్కులు ఇన్‌ఫ్లో వస్తోంది.

నేటి నుంచి మండలస్థాయి ఎస్జీఎఫ్ క్రీడలు

బోయినపల్లి: మండలంలోని నర్సింగాపూర్ హైస్కూల్ మైదానంలో ఈనెల 30, 31వ తేదీల్లో రెండ్రోజులపాటు మండలస్థాయి ఎస్జీఎఫ్ క్రీడలు, టోర్నమెంట్ కమ్ సెలక్షన్ పద్ధతిలో నిర్వహిస్తున్నట్లు ఎంఈవో శ్రీనివాసదీక్షిత్ గురువారం తెలిపారు. ఈనెల 30న అండర్ 14, 17 వయస్సు గల బాలికలకు, 31న అండర్ 14, 17 వయస్సు గల బాలురకు కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, అథ్లెటిక్స్ పోటీలు జరుగుతాయన్నారు. మండలంలోని ఆయా పాఠశాలల పీడీ, పీఈటీలు పోటీల్లో విద్యార్థులు జట్టుల వారిగా పాల్గొనేలా చూడాలన్నారు.

● డీజే నిర్వాహకునిపై కేసు

గంభీరావుపేట: గంభీరావుపేటలో డీజే పెట్టి ప్రజలను ఇబ్బందులకు గురిచేసిన రామారెడ్డి గ్రామానికి చెందిన చందు అనే వ్యక్తిపై కేసునమోదు చేసినట్లు ఎస్సై రామ్మోహన్ తెలిపారు. డీజే సిస్టంను, ట్రాలీని సీజ్ చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు. అనుమతి లేకుండా డీజే సౌండ్ సిస్టమ్‌లు ఏర్పాటు చేసి ప్రజలకు ఇబ్బంది కలిగించినట్లయితే చర్యలు తీసుకుంటామన్నారు.

● గురుకులంలో ప్రవేశానికి స్పాట్ అడ్మిషన్లు

గంభీరావుపేట: మండలంలోని నర్మాల సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో ఇంటర్మీడియట్‌లో ఎంపీసీ, బైపీసీ గ్రూపుల్లో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీకి ఈనెల 31న స్పాట్ అడ్మిషన్లు చేపట్టనున్నట్లు ప్రిన్సిపాల్ సృజన తెలిపారు. ఎంపీసీ ఫస్టియర్‌లో ప్రవేశానికి ఎస్సీ 1, ఎస్టీ 1, ఓసీ 1, మైనార్టీ 1, ఎస్‌సీసీ 1 చొప్పున ఐదు సీట్లు ఖాళీగా ఉన్నాయని, బైపీసీ ఫస్టియర్‌లో ఎస్సీ 2, బీసీ 1, ఎస్టీ 2, మైనార్టీ 1, ఎస్‌సీసీ 1 చొప్పున ఖాళీగా ఉన్నట్లు ప్రిన్సిపాల్ పేర్కొన్నారు. మార్చి 2024లో పదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు స్పాట్ అడ్మిషన్లకు హాజరుకావాలని కోరారు.

● సమస్యను పరిష్కరించాలి

సిరిసిల్ల అర్బన్: పట్టణంలోని ఎమ్మార్వో కార్యాలయం పక్కన ఉన్న దుర్గంధం ఉందని, సమస్యను మున్సిపల్ అధికారులు పట్టించుకోవడం లేదని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఎగమంటి ఎల్లారెడ్డి అన్నారు. జాతీయస్థాయిలో స్వచ్ఛ సర్వేక్షణ్ పేరుతో అవార్డులు తీసుకుంటున్నా ప్రభుత్వ కార్యాలయాల వద్ద ఉన్న దుర్గంధం సమస్యను మాత్రం పట్టించుకోవడం లేదన్నారు. దీంతో కార్యాలయానికి వచ్చే ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరారు.

● గ్రామపంచాయతీగా ఏర్పాటు చేయాలి

తంగళ్లపల్లి: మండెపల్లి డబుల్ బెడ్‌రూం సముదాయం (కేసీఆర్‌నగర్)ను గ్రామపంచాయతీగా మార్చాలని గురువారం ఆర్డీవో కార్యాలయంలో గ్రామస్తులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ కేసీఆర్‌నగర్ వాసులను ఎవరూ పట్టించుకోవడం లేదని దీంతో అభివృద్ధి, పారిశుధ్యం కరువైందన్నారు. దీంతో సుమారు 1300 ఇళ్ల సముదాయం కలిగిన కేసీఆర్‌నగర్‌ను గ్రామపంచాయతీగా మార్చాలని కోరారు. కార్యక్రమంలో కాలనీవాసులు పాల్గొన్నారు.

● పిచ్చికుక్కదాడిలో ముగ్గురికి గాయాలు

కోనరావుపేట: మండలంలోని కొలనూర్‌లో పిచ్చికుక్క దాడిలో ముగ్గురికి గాయాలయ్యాయి. గ్రామానికి చెందిన జంగ దేవయ్య, సుదమల్ల ధనశ్రీ (3), సద్దాం(25)లపై కుక్క దాడి చేసి గాయపర్చింది. వీరితో పాటు గ్రామానికి చెందిన నలుగురు రైతులకు చెందిన నాలుగు దూడలపై దాడి చేసింది. గాయపడిన వారిని ఆస్పత్రికి తరలించారు. దీంతో ఆ కుక్కను గ్రామస్తులు చంపేశారు.

● రేషన్ బియ్యం పట్టివేత

ముస్తాబాద్: నామాపూర్ వద్ద మూడు ఆటోల్లో తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని గురువారం పట్టుకున్నట్లు ఎస్సై గణేశ్ తెలిపారు. మూడు ఆటోలు, 26 క్వింటాళ్ల బియ్యం స్వాధీనం చేసుకుని ఐదుగురిపై కేసునమోదు చేశామని ఎస్సై పేర్కొన్నారు.

● గుడుంబా పట్టివేత

ఎల్లారెడ్డిపేట: మండలంలోని కిష్టునాయక్ తండా, బుగ్గరాజేశ్వర తండాలో గురువారం పోలీసులు తనిఖీలు నిర్వహించారు. రెండు తండాల్లో గుడుంబా విక్రయిస్తున్నారన్న సమాచారం మేరకు దాడులు నిర్వహించి కిష్టునాయక్ తండాలో ముఖ్య రమేశ్ అనే వ్యక్తి ఇంట్లో 2 లీటర్లు, బుగ్గరాజేశ్వర తండాలో బదావత్ లత నుంచి 2లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకొని ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై రమాకాంత్ పేర్కొన్నారు.

● పూర్తిస్థాయిలో సేవలందించాలి

రుద్రంగి: మండలకేంద్రంలోని పోస్టు ఆఫీస్‌లో ఖాతాదారులకు సేవలు పూర్తిస్థాయిలో అందడం లేదని ఖాతాదారులకు ఆరోపిస్తున్నారు. పనివేళల్లో ఆఫీస్‌కు వెళితే సిబ్బంది లేకపోవడంతో ప్రశ్నించగా నిర్లక్ష్యపు సమాధానం చెబుతున్నారని ఖాతాదారుల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ఖాతాదారులకు పూర్తిస్థాయిలో సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

● ఉచిత వైద్యశిబిరం

ఇల్లంతకుంట: మండలంలోని పెద్దలింగాపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో గురువారం వృద్ధులకు ఉచిత ఆయుర్వేద వైద్యశిబిరం నిర్వహించారు. వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ కల్యాణి, జిల్లా ప్రోగ్రాం మేనేజర్ తిరుపతి, ఫార్మసిస్ట్ అనిల్, పంచాయతీ కార్యదర్శి మొగిలి, ఆశా కార్యకర్తలు జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

● పుస్తె మెట్టెలు అందజేత

ముస్తాబాద్: మండలంలోని నామాపూర్ గ్రామానికి కు చెందిన సిరికొండ దుర్గయ్య, లక్ష్మి దంపతుల కూతురు వివాహానికి గూడెం గ్రామానికి చెందిన చిట్నేని వెంకటేశ్వర్‌రావు, మాధవి దంపతులు పుస్తె మెట్టెలు, చీరను గురువారం అందజేశారు. పేదింటికి చెందిన యువతి వివాహానికి పుస్తెమెట్టెలు అందించిన వెంకటేశ్వర్‌రావు దంపతులకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సుధాకర్ రావు, తాడెపు అనిల్, నారాయణ, వకీల్, బాలచంద్రం, రామస్వామి, రాజు, రాజబాబు తదితరులు పాల్గొన్నారు.



చందుర్తి : మండలంలోని దేవుని తండా –జలపతి తండాల మధ్య ఆర్అండ్‌బీ రోడ్డు అధ్వానంగా ఉంది. అడుగడుగునా మోకాలు లోతు గుంతలు ఉన్నాయి. ఈ రోడ్డుపై ప్రయాణించాలంటే వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. మూడేళ్లుగా రోడ్డు మరమ్మతులు చేపడుతామని పాలకులు చెప్తున్నారే తప్ప ఇప్పటివరకు మరమ్మతులకు నిధులు మంజూరు కాదు. వెంటనే మరమ్మతులు చేపట్టి ఇబ్బంది తీర్చాలి

– భూక్య తిరుపతి, నాయక్, జలపతి తండా

సంప్రదించాల్సిన అధికారి: కిరణ్‌రావు, ఆర్అండ్‌బీ ఏఈ, ఇన్‌చార్జి
ఫోన్ : 9440818862

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9440243048, 9705346626

పెరటి కోళ్ల పెంపకంతో అదనపు ఆదాయం


పెరటికోళ్లు పంపిణీ చేస్తున్న ఏపీఎం రాకేశ్

కోనరావుపేట: స్వశక్తి సంఘాల మహిళలు పెరటికోళ్ల పెంపకంతో అదనపు ఆదాయం పొందవచ్చని ఏపీఎం రాకేశ్ అన్నారు. మండలంలోని నిజామాబాద్‌లో ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా మండలంలోని 23 మంది స్వశక్తి సంఘాల మహిళలకు సోనాలి (దేశీవాళీ) రకం కోళ్లను పంపిణీ చేశారు. ఒక్కో మహిళలకు వారికున్న స్థలాన్ని బట్టి 20, 50, 100 వరకు అందించారు. ఈ సందర్భంగా ఏపీఎం మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల మహిళలు పెరటి కోళ్లను పెంచి అదనపు ఆదాయం సమకూర్చుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సీసీలు రేణుక, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

వేములవాడ సమాచారం



వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామి సన్నిధిలో శ్రావణ మాసం, ఆరుద్ర నక్షత్రం, ఏకాదశి సందర్భంగా గురువారం భక్తుల రద్దీ కొనసాగింది. సాయంత్రం 5 గంటల వరకు వసతి గదుల సమాచారం.

కాంప్లెక్స్ పేరు	ఖాళీల సంఖ్య	అద్దె రూ.
అమ్మవారి కాంప్లెక్స్	02	1,680
బీమేశ్వర సదన్ ఏసీ	11	1,344
బీమేశ్వర సదన్ సూట్స్	02	1,680
బీమేశ్వర గెస్ట్‌హౌస్	0	2,800
నందీశ్వర కాంప్లెక్స్ ఏసీ	02	1,008
నందీశ్వర నాన్‌ఏసీ	01	560
నందీశ్వర సూట్స్	0	2,800
లక్ష్మీగణపతి కాంప్లెక్స్	10	448
పార్వతీపురం స్పెషల్	08	672
పార్వతీపురం సాధారణ	7	336

– వేములవాడ

సీఎంఆర్ఎఫ్‌తో నిరుపేదలకు భరోసా

- చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం


బోయినపల్లి: చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే సత్యం

బోయినపల్లి: సీఎంఆర్ఎఫ్‌తో నిరుపేదలకు భరోసా కలుగుతుందని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. మండలంలోని 23 గ్రామాలకు చెందిన 156 మందికి రూ.33.82 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో గురువారం అందజేశారు. మాన్వాడకు చెందిన పొత్తూరి నర్సవ్వకు రూ.36 వేల విలువగల మూడు చెక్కులు ఆమె భర్త మల్లయ్యకు రూ.9,500 చెక్కు మంజూరైంది. ఒకే ఇంట్లో భార్యాభర్తలిద్దరూ అనారోగ్యం బారినపడడంతో వారి కుటుంబానికి నాలుగు సీఎం సహాయనిధి చెక్కులు మంజూరైనట్లు తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ పుష్పలత, ఎంపీడీఓ బీమా జయశీల, సెస్‌డైరెక్టర్ కొట్టెపెల్లి సుధాకర్, మాజీ ఎంపీపీ పర్లపల్లి వేణుగోపాల్, జిల్లా కాంగ్రెస్ బీసీసెల్ అధ్యక్షుడు కూస రవీందర్, పాల్గొన్నారు.


కోనరావుపేట: మండలంలోని నాగారానికి చెందిన పల్లపు మల్లేశంకు రూ. 55వేలు, నిమ్మపల్లిలో బివనపెల్లి వెంకటేశ్‌కు రూ.60 వేలు, అమరం లక్ష్మికి రూ.45వేలు, రాయికంటి గంగాభవానికి రూ.37 వేలు, ధర్మారంలో బొడ్డు నితిన్‌కు రూ.53,500, బొడ్డు అశ్వినికి రూ.23,500, మామిడిపల్లిలో జవ్వాజి సంతోష్‌కు రూ. 22,500 విలువైన చెక్కులను కాంగ్రెస్ మండలాధ్యక్షుడు షేక్ ఫిరోజ్‌పాషా పంపిణీ చేశారు. డీసీసీ ఉపాధ్యక్షుడు గంగాధర్, నాయకులు రాంరెడ్డి, సాగర్, ప్రేమ్‌చంద్, వెంకన్న, పెంతల శ్రీనివాస్, అజీమ్, తదితరులున్నారు.

సిరిసిల్ల అర్బన్: పట్టణంలోని చంద్రంపేటలో కాంగ్రెస్ బ్లాక్ అధ్యక్షుడు సూర దేవరాజు సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందించారు. వార్డు అధ్యక్షుడు నూనె శ్రీనివాస్, నాగభూషణం, ఎల్లయ్య, వెంకటేశ్, బాలరాజు, శ్రీనివాస్, నర్సయ్య పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిపేట: నారాయణపూర్, పదిర, రాచర్ల తిమ్మాపూర్, రాచర్లగొల్లపల్లి, వెంకటాపూర్, అల్మాస్‌పూర్‌లో పలువురికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సయ్య పంపిణీ చేశారు.

తంగళ్లపల్లి: ఇందిరమ్మకాలనీలో పర్వీనా బేగంకు రూ.22,500, తంగళ్లపల్లిలో లింగం దేవయ్యకు రూ.24 వేలు, బత్తిని రాజేశ్‌కు, రూ.35 వేలు విలువైన చెక్కులు కాంగ్రెస్ నాయకులు పంపిణీ చేశారు. అందజేశారు. కాంగ్రెస్ నాయకులు లింగాల భూపతి, పెద్దూరి తిరుపతి, చుక్క రాజశేఖర్, సత్యనారాయణ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు క్రీడా పోటీలు


విద్యార్థులకు బహుమతులు అందిస్తున్న ప్రిన్సిపాల్ శంకర్

వేములవాడఅర్బన్: జాతీయ క్రీడా దినోత్సవంలో భాగంగా వేములవాడ మండలంలోని అగ్రహారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులకు గురువారం క్రీడాపోటీలు నిర్వహించారు. బాలికల విభాగంలో 100 మీటర్ల పరుగుపందెంలో రవళి మొదటి బహుమతి , రెండో బహుమతి అర్చన, మూడో బహుమతి ఈశ్వరి గెలుపొందారు. బాలుర విభాగంలో 200 మీటర్ల పరుగు పందెంలో మొదటి బహుమతి మధుసూదన్, రెండోబహుమతి రాకేశ్ గెలుపొందారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. కళాశాల ప్రిన్సిపాల్ శంకర్, వైస్ ప్రిన్సిపాల్ లావణ్య, ఫిజికల్ డైరెక్టర్ శ్రీధర్‌రావు, అధ్యాపకులు ఉన్నారు.

ముస్తాబాద్: మండల కేంద్రంలో జాతీయ క్రీడాదినోత్సవ వేడుకలను జెడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. తెలంగాణ చౌక్‌లో పీడీ రాజశేఖర్ ఆధ్వర్యంలో విద్యార్థుల క్రీడా విన్యాసాలు ఆకట్టుకున్నాయి. బందనకల్, పోతుగల్, ఆవునూర్ పాఠశాలల్లో క్రీడా దినోత్సవ వేడుకలు నిర్వహించి విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహించారు.

గంభీరావుపేట: లింగన్నపేట జెడ్పీ ఉన్నత పాఠశాలలో క్రీడా పోటీలు, చిత్రలేఖనం, వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులు ప్రదానం చేశారు.